PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

గురువారం THURSDAY 11.09.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు : 4 pages : 4 | సంపుటి :1 || సంచిక :07 | ధర : 4.00 | చవితి

శనివారం, సూర్యోదయం: 5-45, సూర్యాస్తమయం: 6-44. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి రాత్రి 12-36 వరకు. నక్షత్రం: విశాఖ ఉదయం 9-09 వరకు, తదుపరి అనురాధ, వర్జ్యం: పగలు 1-34 నుంచి పగలు 3-20 వరకు, రాహుకాలం: పగలు 3-25 నుంచి సాయంత్రం 5-02 వరకు.దుర్ముహూర్తం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-12 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-05 నుంచి రాత్రి 11-50 వరకు.అమృతకాలం: రాత్రి 12-14 నుంచి రాత్రి 2-01 వరకు.

CIRCULATED AT: WARANGAL, HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA ,ADILABAD, NIZAMABAD, RANGAREDDY, MAHABUBNAGAR, MEDAK

WWW.MEKARTHI DINAPATRIKA.COM

# బీజేపీ నేతలకు ఎమ్మెల్యే రాజా సింగ్ సవాల్

హైదరాబాద్, సెప్టెంబర్ మేకార్తి దినపత్రిక

బీజేపీ నేతలకు గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ సవాల్ విసిరారు. తెలంగాణాలో ఇటీవల బీజేపీ కార్యవర్గం ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకు వస్తే.. తాను రాజకీయ సన్యాసం చేస్తానని ఆ పార్టీ నేతలకు ఎమ్మెలే రాజాసింగ్ సవాల్ విసిరారు. బుధవారం హైదరాబాద్‌లో గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు మంచి మనిషి అని.. కానీ ఆయన రబ్బర్ స్టాంప్ అంటూ పెదవి విరిచారు. బీజేపీలోని కొంత మంది వ్యక్తులు.. తనను లక్ష్యంగా చేసుకుని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీలో తప్పులు జరుగుతున్నాయని.. మరి ముఖ్యంగా కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు వివరించారు.

ఇటీవల పార్టీ ఏర్పాటు చేసిన కమిటీలో 12 మంది వరకు సికింద్రాబాద్ పరిధిలోని వారికే పదవులు ఇచ్చారన్నారు. మరి జిల్లాలు, గ్రామీణ ప్రాంతంలోని కార్యకర్తల అవసరం మీకు లేదా? అంటూ బీజేపీ రాష్ట్ర నాయకత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ కమిటీని రామచందర్ రావు వేశారా? లేకుంటే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెబితే ఈ కమిటీ వేసారా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఇక బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో తనకు మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్నారు. వాళ్లందరూ ఫోన్ చేసి.. గతంలో మీరు చెప్పిన మాటలు నిజమవుతున్నాయని అంటున్నారన్నారు. పార్టీని నాశనం చేస్తున్నారంటూ తెలంగాణలోని బీజేపీ నేతలపై ఆయన మండిపడ్డారు. ఇటీవల ఏర్పాటు చేసిన కమిటీపై సంతృప్తి ఉందా? అంటే లేదని ఎంపీలంతా చెబుతారన్నారు.

దేశ రాజధాని ఢిల్లీ వెళ్లి.. దేశం గురించి తనకు మాట్లాడే అవకాశం తనకు వచ్చిందంటే.. అదంతా కార్యకర్తల వల్లనేనన్నారు. గతంలో మహిళ తనపై వ్యాఖ్యలు చేసిందని గుర్తు చేశారు. ఒకరిపై కామెంట్ చేసేటప్పుడు.. వాళ్ల గురించి తెలుసుకోవాలని సూచించారు. కమిటీలో నియమించిన అశోక్‌పై అవినీతి ఆరోపణలు ఉన్నాయంటూ.. అందుకు సంబంధించిన పలు అంశాలను ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. గతంలో రాంచందర్ రావు నివాసం వద్ద సైతం అశోక్ అవినీతిపై చర్చ జరిగిందని గుర్తు చేశారు.

అయితే తాను గోషా మహల్ ప్రజల వల్లే మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచానన్నారు.



నాలుగో సారి సైతం ఎన్నికల బరిలో నిలిచిన.. ప్రజల తనను గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. తాను ఫైటరనని.. రోడ్డు మీద ఉండి కొట్లాడతానని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలనుకునే వాళ్లలో తాను ఒకడినని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వస్తుందంటే.. రాకుండా చేశారంటూ ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయ్యనని .. ఏం చేసుకుంటారో చేసుకోండంటూ బీజేపీ రాష్ట్ర నేతలను ఆయన సవాల్ విసిరారు. బీజేపీ కార్యకర్తల గొంతుగా తాను మాట్లాడుతానని.. రాజీనామా చేసిన రోజు కూడా ఇదే విషయం చెప్పానన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే.. తాను రాజీనామా ఇస్తానని స్పష్టం చేశారు. సికింద్రాబాద్‌లో కానీ.. గోషామహల్‌లో కానీ మళ్ళీ పోటీ చేద్దాం.. ఎవరు గెలుస్తారో చూద్దామంటూ సవాల్ విసిరారు.

తన వెనుక ఎవ్వరు లేరని.. అప్పుడు ఇప్పుడు తాను ఒక్కడినేనన్నారు. యూపీ సీఎం యోగితోపాటు పలువురు తనకు ఫోన్ చేసి.. ఎందుకు రాజీనామా చేశావని అడిగారని.. మూడో సారి ఎమ్మెల్యేగా గెలిచినా.. తనకు గుర్తింపు లేదని అందుకే ఆ బాధతో రాజీనామా చేశానని వారికి వివరించినట్లు చెప్పారు. అసలైన పార్టీ కార్యకర్తలకు పదవులు రావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. కార్యకర్తలకు తన విన్నపం ఒక్కటేనన్నారు. ఎవ్వరు బాధపడొద్దు.. అందరికీ టైమ్ వస్తుందన్నారు. సమయం వచ్చినప్పుడు కేంద్రంలోని పెద్దలతో మాట్లాడి.. తన బాధనంతా వారికి చెబుతానన్నారు. గతంలోనే కాదు.. నేడు కూడా తనది బీజేపీనే అని స్పష్టం చేశారు. బీజేపీ కోసం ప్రాణం ఇచ్చే వాళ్ళను పక్కన పెడుతున్నారంటూ ఎమ్మెల్యే రాజా సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు

# జీవితాన్ని ప్రేమిద్దాం

## ఆత్మహత్యలను నివారిద్దాం



హైదరాబాద్, సెప్టెంబర్ మేకార్తి దినపత్రిక

జీవితాన్ని ప్రేమిద్దాం 2ఆత్మహత్యలను నివారిద్దాం, జీవితం ఒక గొప్ప వరం.. జీవించడం ఒక గొప్ప కళ అనే నినాదాలతో రోష్నీ(స్వచ్ఛంధ సంస్థ) ఇరవై ఎనిమిదేళ్లుగా తనవంతు కృషి చేస్తుంది. ఈ సంస్థ ఇప్పటివరకు వేలాది మందిని ఆత్మహత్యల నుంచి కాపాడింది.

కారణాలు

ఓ మనిషి ఆత్మహత్య చేసుకోవాలనుకోవడంలో అనేక కారణాలు ఉంటాయి. అందులో మొదటిది మానసిక ఒత్తిడి. దీనితో పాటు ఒంటరితనం, వృద్ధాప్యం, కుటుంబ, ఆర్థిక సమస్యలు, అభద్రతాభావం, అనారోగ్య కారణాలు, దీర్ఘకాలిక రోగాలు, మానసిక సమస్యలు, వరకట్న వేధింపులు, గృహహింస, వివాహేతర సంబంధాలు, లైంగిక వేధింపులు, ఆత్మీయులు చనిపోయిన బాధలు, చదువు, ఉద్యోగ పరమైన ఒత్తిడులతో ఆత్మహత్యలకు ప్రయత్నిస్తుంటారు.

లక్షణాలు

ఎవ్వరినీ లెక్క చేయకపోవడం, ఒంటరిగా ఆలోచనల్లో ఉ ఒడడం, తీవ్ర నిరాశ, నిస్పృహ, ప్రతి చిన్న విషయానికి పెద్దగా స్పందించడం, తమపై తమకు విరక్తివంటి లక్షణాలు కనిపిస్తాయి.

వారికి కావాల్సింది

కాస్తంత ఓదార్పు, మానసిక ఆసరా, నీకు నేను ఉన్నాను అనే భరోసా, వారి బాధలను ఓపికగా విని వారినే దానికి పరిష్కారం కనుగొనేలా చేయడం. 2020 ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా 8 లక్షల మంది బలవన్మరణాలు జరుగుతున్నాయి. అందులో అధిక శాతం 15 నుంచి 29 ఏళ్ల వయస్సు వారు ఉ న్నారు. అదే భారతదేశంలో రోజుకు 381 ఆత్మహత్యలు జరుగుతున్నాయి. అందులో మహారాష్ట్ర 13.60 శాతంతో మొదటి స్థానంలో ఉండగా తెలంగాణ 5.5శాతంతో ఆరో స్థానంలో ఉంది.

ఆత్మహత్య లేని సమాజమే లక్ష్యం

ఆత్మహత్య లేని సమాజమే లక్ష్యంగా రోష్నీ స్వచ్ఛంధ సంస్థ పనిచేస్తుంది. మానసికంగా కృంగిపోయిన వారికి ధైర్యాన్ని, ఓదార్పును అందించి వారి బాధను పంచుకుంటూ వారికి వారి భవిష్యత్తుపై ఆశను చిగురింప చేసి ఆత్మహత్య ఆలోచన నుంచి దృష్టి మరల్చి బతుకుపై ఆశను నింపుతూ సేవలను అందిస్తున్నాం

# నేను చనిపోలేదు బతికే ఉన్నా

హైదరాబాద్, సెప్టెంబర్ మేకార్తి దినపత్రిక

గ్రామంలో ఓ పోస్ట్‌మెన్ నిర్వాహకంతో బతికున్న వ్యక్తి తాను చనిపోలేదని నిరూపించుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. బాధితుడు న్యాయవాది కావడం విశేషం.. వివరాల్లోకి వెళ్తే.. దుండిగల్ గ్రామానికి చెందిన లద్దిపీర్లా అజయ్‌గౌ డ్(35) లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఇటీవల ఇతను నగరంలోని మార్గదర్శి చిట్‌ఫండ్ కంపెనీలో చిట్ వేశాడు. చిట్‌ఫండ్ కంపెనీ వారు ఆగస్టు 30వ తేదీన ఇతడికి అగ్రిమెంట్ పేపర్లను కవర్‌లో పెట్టి స్పీడ్ పోస్ట్‌లో పంపించారు.

దుండిగల్ గ్రామ పోస్ట్‌మెన్ ఆ కవర్‌ను అజయ్‌గౌడ్‌కు నేరుగా అందించాల్సి ఉండగా, సరైన విచారణ చేయకుండానే అజయ్‌గౌడ్ చనిపోయాడని రాసి మార్గదర్శి చిట్‌ఫండ్‌కు తిరిగి పంపించాడు. ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం చిట్‌ఫండ్ కంపెనీ నుంచి అజయ్‌గౌడ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. దాని సారాంశం విన్న అతను ఒక్కసారిగా అవాక్కయ్యాడు. నేను బతికే ఉన్నానని వారికి చెప్పుకున్నాడు. కాగా, ఇదేమిటని తాను పోస్ట్‌మెన్‌ను ప్రశ్నిస్తే.. "లెటర్ డెలివరీ చేసేందుకు వస్తే చుట్టుపక్కల వాళ్లు నీవు చనిపోయావని చెప్పారు, అదే తాను రాసి లెటర్‌ను వెనక్కి పంపాను" అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడని బాధితుడు



వాపోయాడు. పోస్ట్‌మెన్‌పై దుండిగల్ పోలీసులతో పాటు పోస్టల్ అధికారులకు ఫిర్యాదు చేస్తానని ఆయను తెలిపాడు. ఏదేమైనా... బతికున్న అజయ్‌గౌడ్‌కు తాను చనిపోలేదని నిరూపించుకోవాల్సిన దుస్థితి రావడం విచారకరం.

# హరీష్ రావుతో కేటీఆర్ భేటీ

హైదరాబాద్, సెప్టెంబర్ మేకార్తి దినపత్రిక

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆ పార్టీ సీనియర్ నేత హరీష్ రావు నివాసానికి చేరుకున్నారు. ఫార్ములా ఈ కారు రేస్ కేసు నేపథ్యంలో ఇరువురు నేతలు భేటీ అయ్యారు. ప్రభుత్వం దూకుడుగా ముందుకు వెళితే ఏం చేయాలనే దానిపై చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అయితే, ఫార్ములా ఈ రేసు కేసు లొట్టపీసు కేసు అంటోన్న కేటీఆర్.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకే కారు రేస్‌కు తానే చొరవ తీసుకున్నానన్నారు. ఒక్క రూపాయి కూడా ఇందులో అవినీతి జరగలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కాగా, మాజీ మంత్రి కేటీఆర్ నిందితుడిగా ఉన్న ఫార్ములా-ఈ కారు రేసులో క్విడ్ ప్రోకో జరిగిందని ఏసీబీ అధికారులు గుర్తించినట్లు సమాచారం. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హెచ్ఎండీఏ ఖాతా నుంచి రూ.45 కోట్ల మేర నిధులు ఫార్ములా ఈ కారు రేస్‌లో భాగస్వాములైన కంపెనీకి బదిలీ చేయడం.. ఆ కంపెనీల నుంచి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో తిరిగి రూ. 44 కోట్ల నిధులు బీఆర్ఎస్‌కు రావడం స్పష్టంగా కనిపిస్తోందని ఏసీబీ అంచనాకు వచ్చింది. ఈ కేసులో ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్ ఉండటం సంచలనంగా మారింది. ఈ నేపథ్యంలోనే ఈ కేసు విషయంలో ఎలా ముందుకు



వెళ్లాలి అని హరీష్ రావుతో కేటీఆర్ భేటీ అయినట్లు తెలుస్తోంది.

# దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం

నల్గొండ: మేకార్తి దినపత్రిక

కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ- కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేస్తుందని ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడమని, చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కమిటీల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని, ఒక్కో కమిటీ రిపోర్ట్ వచ్చాక దోషులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్ - 1 రేసులో క్యాబినెట్ తీర్మానం లేకుండా విదేశీ కంపెనీలకు ఇవ్వడం.. ఎలక్టోరల్ బాండ్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చినట్టు ఆధారాలు ఉన్నప్పుడు ఎవరు ఆపినా వారి అరెస్టులు ఆగవని ఆయన స్పష్టం చేశారు



# కోట్లు వసూలు చేసిన డాక్టర్ నమ్రత బ్యాచ్

హైదరాబాద్, సెప్టెంబర్ మేకార్తి దినపత్రిక

సృష్టి ఫెర్టిలిటీ కేసులో సెంట్రల్ క్రిమినల్ సర్వీస్ (సిసిఎస్) పోలీసులు కొనసాగిస్తున్న విచారణలో కీలకమైన సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో నమ్రతను ఒకరోజు కస్టడీకి తీసుకొని విచారించినట్లు అధికారులు తెలిపారు. ఏజెంట్ల నియామకం, శిశువుల కొనుగోలు, ఈ కార్యకలాపాలకు సహకరించిన అనేక డాక్టర్ల వివరాలను సేకరిస్తున్నారు.

పదేళ్ల పాటు సరోగసి ముసుగులో డాక్టర్ నమ్రత బ్యాచ్ కోట్లు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ ప్రాంతాలకు సరోగసి కోసం వచ్చే దంపతుల వివరాలను వేరువేరు రికార్డులుగా నమ్రత మెయింటైన్ చేసినట్లు దర్యాప్తు బృందం తెలిపింది.అంతేకాకుండా, నగదు లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు ఖాతాలను నమ్రత తనకు పనిచేసే సిబ్బంది పేరుతో ఉపయోగించినట్లు పోలీసులు గుర్తించారు.

ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా అక్రమ లావాదేవీలు నిర్వహించినట్లు అంచనా వేస్తున్నారు. ఈ వివరాల నేపథ్యంలో, నమ్రతను మరొకసారి కస్టడీకి తీసుకుని విచారణ చేపట్టే అవకాశం ఉన్నట్లు సిసిఎస్ అధికారులు వెల్లడించారు.



సృష్టి ఫెర్టిలిటీ కేసు సంచలనంగా మారడంతో ప్రభుత్వం, పోలీసులు ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుని పూర్తి స్థాయిలో విచారణ కొనసాగిస్తున్నారు.

PRGI NO: TGTEL/25/A2356
మేకార్తి దినపత్రిక
11- 09 -2025 గురువారం
WWW.MEKARTIDINAPATRIKA.COM

## పాఠశాలకు ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటుచేసిన వెంకటేశ్వరరావు



**మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ ముస్తాబాద్ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 77 వేల రూపాయల విలువ గల ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ మెటీరియల్ మరియు స్కూల్ కు అలారం బెల్ విరాళంగా అందించిన గూడెం గ్రామానికి చెందిన చిట్టినేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులు ఈ సందర్భంగా ఆర్వో ప్లాంట్ ప్రారంభ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారి రాజిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడానికి ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయించిన దాత చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు ను పాఠశాల అధ్యాపక బృందం శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు ప్రతి ఒక్కరూ సేవా భావం అలవర్చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీపతి ఉపాధ్యాయులు ఎల్లయ్య వెంకటేశ్వర్లు వేణు ప్రజా ప్రతినిధులు మాజి సర్పంచ్ చిట్నేని సరిత శ్రీనివాసరావు ఉప సర్పంచ్ షాడ శ్రీనివాస్ అంజన్ రావు విద్యాసాగర్ రావు కోల అక్షయ ఎల్లా గౌడ్ సడిమెల బాలయ్య సబ్బుని కమలాకర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు పలువురు గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ప్రేమ విఫలమై ఆత్మహత్య



**మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ మంచిర్యాల**

ప్రియురాలి మరణ వార్త విని బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ప్రియుడు వినయ్. ఘట్కేసర్ లోని ఓ ఇంజనీరింగ్ కాలేజీలో బిటెక్ ఫోర్త్ ఇయర్ చదువుతున్న హితవర్షిణి మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కొర్విచెల్మ గ్రామంలో విషాదం

## తాగునీటి సరఫరా అస్తవ్యస్తం



**కాగజ్‌నగర్ టౌన్, సెప్టెంబరు మేకార్తి దినపత్రిక**

పట్టణంతో పాటు మండల పరిధిలో తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. గత ప్రభుత్వం హయాంలో రెండు పూటల మంచినీరు అందించారు. పండుగ సమయాల్లో మంచినీటి కొరత లేకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టేవారు. ప్రస్తుతం రెండు పూటల కాదు కదా..కనీసం రెండు రోజులకోసారి కూడా మంచినీరు సరిగ్గా అందడం లేదు. కాగజ్‌నగర్, కాగజ్‌నగర్ మండలంలోని పలు గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా అయ్యే నీటిని గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఆయా వాడలకు నీరందడం లేదని ఆరోపణలున్నాయి. గత 15 రోజులుగా మంచినీటి సరఫరా సరిగ్గా జరగడం లేదు. కొమ్రంభీం జిల్లా వ్యాప్తంగా మంచినీరు సరఫరాకు అడ ప్రాజెక్టు నీరే ప్రధానం. అడ ప్రాజెక్టు నీటి సరఫరా విభాగంలోని కాంట్రాక్టు కార్మికులు, సిబ్బంది సమ్మె చేయడం వల్లనే నీటి సరఫరాలో జాప్యం జరుగుతుం దని మున్సిపల్ అధికారులు పేర్కొంటున్నారు. వేత నాలు సమస్య కారణంగా కార్మికులు కొద్ది రోజుల పాటు సమ్మె చేశారు. సమ్మె ప్రభావం తోనే మంచినీటి సరఫరాలో ఇబ్బంది ఉందని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు.

పెద్దవాగుతో పాటు..

కాగజ్‌నగర్ పట్టణానికి పెద్దవాగుతో పాటు అడ ప్రాజెక్టు నీరు సరఫరా అవుతోంది. అడ ప్రాజెక్టు నీటిని శుద్ధి చేసి మిషన్ భగీరథ పథకం ద్వారా త్రిశూల్ పహాడ్‌పై గల రిజర్వాయర్‌లోకి నింపుతారు. పట్టణానికి 11ఎంఎల్‌డీ (రోజులకు అవసరమైన మెగా లీటర్లు) నీరు అవసరం అవుతుంది. 7 ఎంఎల్‌డీ లు అడ ప్రాజెక్టు ద్వారా, 4 ఎంఎల్‌డీలు పెద్దవాగు ఇంటేక్‌వెల్ ద్వారా సరఫరా జరుగుతోంది. కానీ పెద్దవ గు నుంచి సరఫరా అయ్యే మంచినీటి సరఫరాలోనూ అంతరాయం ఏర్పడుతోందని పట్టణవాసులు చెబుతున్నారు. నెలలో కేవలం 20 రోజులు మాత్రమే పట్టణంలో నీటి సరఫరా సక్రమంగా జరుగుతోంది. మిగిలిన రోజుల్లో సిబ్బంది నిర్లక్ష్యంతో పాటు పైపులైన్ లీకేజీలు తరచు జరగుతున్నాయి. వర్షాకాలంలోనే ఈవిధంగా ఉంటే వేసవి కాలంలో ఎలా ఉంటుందనేది పట్టణ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మంచినీరు సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. మండలంలోని చింతగూడ, కోయవాగు, రాస్‌పెల్లి, బోరిగాంతో పాటు పలు గ్రామాల్లో నీటి సరఫ రా సక్రమంగా జరగడం లేదు. ఆయా గ్రామ పంచాయ తీల్లో నెలల తరబడి బోర్లు చెడిపోయి ఉండడంతో పాటు, పైపు లైన్లు సక్రమంగా వేయకపోవ డంతో సరఫరాలో అంతరాయం కలుగుతోందని గ్రామాస్తులు పేర్కొంటున్నారు. బుదరగూడ, వంజిరీ గ్రామం పంచాయతీల్లోని ఆయా గామాల ప్రజలు మంచినీటి సరఫరాలో అంతరాయంతో ఖాళీ బిందెలతో ఆందోళన చేప ట్టారు. మహిళలు బిందెలతో నీటిని దూర ప్రాం తాల నుంచి తెచ్చుకోవాల్సిన దుస్థితి ఉంది. పలు గ్రామ పంచాయతీల్లోని అంతర్గత పెపులైన్లు, ఇతరత్ర ఇబ్బందులతోనే సరఫరాలో ఇబ్బందులు ఉన్నాయని మిషన్ భగీరథ ఏఈ పృధ్వీ తెలిపారు. నిత్యం మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తున్నామని చెబుతున్నారు.

# ఇందిరమ్మ రాజ్యమంటే ఇండ్లు కూలగొట్టడమే

## కాంగ్రెస్ అహంకారానికి ఓటుతో బుద్ధిచెప్పాలి




**మే కార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి**

హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరిస్తూ కాంగ్రెస్ నేతలు కోట్లకు కోట్లు దోచుకుంటున్నారు. జూబ్లిహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటేస్తే మీ ఇంటిని కూలగొట్టే లైసెన్స్ ఇచ్చినట్టే. రేవంత్ రెడ్డి బీజేపీ ముఖ్యమంత్రి. మోడీ కనుసన్నల్లో పనిచేస్తున్న నిజాన్ని మైనార్టీలు తెలుసుకోవాలి. తమకు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలను ఆపేస్తామంటూ కాంగ్రెస్ బెదిరిస్తోంది తెలంగాణ భవన్‌లో జూబ్లిహిల్స్ నియోజకవర్గ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తమకు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు ఆపేస్తామంటూ ప్రజలను కాంగ్రెస్ బెదిరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా పేరుతో బిల్డర్ల దగ్గర దోచుకున్న అవినీతి సొమ్మును ఉప ఎన్నికలో పంచి గెలవడానికి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ప్రజలకు ఒక్క మంచి పని కూడా చేయని రేవంత్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎలాగైనా గెలిచేందుకు అడ్డదారులు తొక్కుతున్నారని మండిపడ్డారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్ నగర్ డివిజన్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించిన కేటీఆర్, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తమ అసమర్థతను అప్పులపై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్న కాంగ్రెస్‌ను ప్రజలు తీవ్రంగా ద్వేషిస్తున్నారన్నారు. ఇటీవల గణేష్ నిమజ్జనానికి వెళ్లిన సీఎం రేవంత్‌ను ప్రజలు ఏ మాత్రం పట్టించుకోలేదన్న కేటీఆర్, ప్రభుత్వంతో ప్రజలు డిస్‌కనెక్ట్ అయ్యారనడానికి అదే నిదర్శనమన్నారు.

ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమేనా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో చేరలేదన్న అక్కసుతో బీఆర్ఎస్ కార్యకర్త సర్దార్ ఇంటిని కూల్చివేస్తే ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా తన ఇల్లు కూలగొడుతుందన్న భయంతో కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ప్రాణాలు తీసుకుందని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే తమ ఇండ్లను కూలగొట్టేందుకు ప్రభుత్వానికి లైసెన్స్ ఇచ్చినట్టే అని హెచ్చరించారు. డబ్బున్న పెద్దల జోలికి హైడ్రా పోదన్న కేటీఆర్, దుర్గం చెరువులో అక్రమంగా ఇల్లు కట్టుకున్న రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటిని కూల్చే దమ్ముందా అని ప్రశ్నించారు. అధికారం ఉందన్న అహంకారంతో పేదలను కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుందని విమర్శించారు. కారు గుర్తుకు ఓటేసి కాంగ్రెస్, రేవంత్ రెడ్డి అహంకారాన్ని బొందపెట్టాలని జూబ్లీహిల్స్ ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

ప్రధాని మోడీని పెద్దన్నలా భావించి ఆయన మార్గదర్శనంలో నడుస్తున్న బీజేపీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న సత్యాన్ని మైనార్టీలు ఇప్పటికైనా గుర్తించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించే బీజేపీ, మోడీ, సీబీఐ లాంటి అంశాల్లో కాంగ్రెస్ భావజాలానికి వ్యతిరేకంగా రేవంత్ పనిచేస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్‌కు ఓటేస్తే నరేంద్ర మోడీకి, బీజేపీకి వేసినట్టే అన్నారు. గడిచిన పదేళ్లలో మైనార్టీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని కేటీఆర్ విమర్శించారు. చరిత్రలో తొలిసారి మైనార్టీ మంత్రి లేకుండా ప్రభుత్వం కాంగ్రెస్ ఏర్పాటు చేసిందన్నారు. ఎమ్మెల్సీ ఇస్తామని మోసం చేయడంతో పాటు షాదీ ముబారక్, మైనార్టీ గురుకుల పాఠశాలలు వంటి సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసిందని చెప్పారు. ఇప్పటివరకు ఒక్క మైనార్టీ విద్యార్థికి కూడా స్కాలర్‌షిప్ అందించలేదన్నారు. రూ.4000 కోట్ల మైనార్టీ బడ్జెట్ ఇస్తామని ఇవ్వలేదని, కానీ పదేళ్లలో మైనార్టీల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం 12,000 కోట్లు ఖర్చుపెట్టిందన్నారు. 60 ఏళ్లుగా ముస్లింలను ఓటు బ్యాంకుగానే కాంగ్రెస్ వాడుకుందని కేటీఆర్

మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పెన్షన్లు పెంచలేదని, రైతుబంధు ఎగ్గొట్టారని, ఆడబిడ్డలకు నెలనెలా రూ.2500 ఇవ్వడం లేదన్నారు కేటీఆర్. అత్తా కోడళ్ల మధ్య రేవంత్ చిచ్చుపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అడ్డగోలు అబద్దపు హామీల ప్రభావానికి గురై మోసపోయిన ప్రజలు ఈరోజు కాంగ్రెస్‌ను తీవ్రంగా ద్వేషిస్తున్నారని చెప్పారు. తమ అసమర్థతకు రాష్ట్ర ప్రభుత్వం అప్పులను కారణంగా చూపించి రేవంత్ రెడ్డి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు.

దివంగత నేత మాగంటి గోపినాథ్‌ను స్మరించుకున్న కేటీఆర్, ఎవరూ కోరుకోని ఉప ఎన్నిక ఇదన్నారు. గోపినాథ్ హఠాత్తుగా దూరమవుతారని ఊహించలేదని చెప్పారు. తన ఇబ్బందులను గోపినాథ్ ఎన్నడూ తమతో పంచుకోలేదన్నారు. రాజకీయ నాయకుల జీవితాలు బయటకి కనిపించేలా ఉండవన్న విషయం గోపినాథ్ కుటుంబాన్ని చూస్తే అర్థమవుతుందన్నారు. జూబ్లీహిల్స్‌లో ఏ ఒక్కరికి కష్టమొచ్చినా ఆదుకుని ప్రజల కోసం ఎన్నో మంచి పనులు చేసిన గోపినాథ్ కుటుంబానికి జూబ్లీహిల్స్ ప్రజలు అండగా నిలబడాలని విజ్ఞప్తిచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని పీజేఆర్ కొడుకు విష్ణువర్ధన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారన్న కేటీఆర్, నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ పరిస్థితి మెరుగ్గా ఉందని పలు సర్వేలు చెబుతున్నాయన్నారు. కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పనిచేసి బంపర్ మెజార్టీ కోసం కృషి చేయాలని సూచించారు. గత ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలోని అన్ని సీట్లను గెలిపించి ప్రజలు బీఆర్ఎస్‌కు అండగా నిలిచారన్న కేటీఆర్, అదే స్ఫూర్తితో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించుకుని, హైదరాబాద్ గులాబీ అడ్డా అన్న సందేశాన్ని దేశానికి ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ నెల 14వ తేదీలోపు ప్రతి ఇంటికి వెళ్లి గోపినాథ్ చేసిన పనులు, సేవలను ఓటర్లకు గుర్తుచేయాలని సూచించారు. బీఆర్ఎస్ అభిమానులు, సానుభూతిపరుల ఓట్లు గల్లంతైతే వెంటనే నమోదు చేయాలని సూచించారు. యుద్ధంలా పోరాడితేనే విజయం సాధ్యమవుతుందని కార్యకర్తలకు దిశానిర్దేశనం చేశారు.

ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, రహ్మత్ నగర్ డివిజన్ ఇంచార్జ్ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, పి. విష్ణువర్ధన్ రెడ్డి, కోరుకంటి చందర్, దివంగత మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీతతో పాటు నాయకులు పాల్గొన్నారు

# కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ఎల్లారెడ్డిపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో వివాహిత ఈరవేణి రమ్య (30) కుటుంబ కలహాలతో నేడు ఆత్మహత్యకు పాల్పడింది. ఈరవేణి కృష్ణారి (32) – రమ్యలకు ముగ్గురు పిల్లలు కలరు, కృష్ణారి బ్రతుకుతెరువు రీత్యా 15 సంవత్సరాలగా దుబాయ్ వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కుటుంబంలో కొద్దిరోజులుగా కలహాలు నడుస్తున్నాయని తెలిపారు. ఈరవేణి కృష్ణారి– రమ్యలకు ముగ్గురు పిల్లలు కలరు 1) లాస్య (10),2) ప్రవీణ్– (8) సంవత్సరాలు, సుశాంత్ (3) సంవత్సరాల పిల్లలు ఉన్నారు. నేడు ఉదయం యధావిధిగా పిల్లలను రమ్య బడులకు పంపించింది. సాయంత్రం నాలుగు గంటలకు పిల్లలు తిరిగి వచ్చి డోర్ ఓపెన్ చేయగా ఎంతసేపటికి ఓపెన్ కాకపోవడంతో పలువురు పెద్దమనుషులు డోరు మరియు కిటికీ పగలగొట్టి ఉరి వేసుకుని నిస్సహాయ స్థితిలో ఉన్న రమ్యను గమనించి కిందికి దింపగా అప్పటికే రమ్య ప్రాణం గాల్లో కలిసిపోయిందని నిర్ధారణకు వచ్చారు, వెంటనే స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయగా స్థానిక ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి, మరియు తన సిబ్బందితో వచ్చి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తూ పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి మృతదేహాన్ని తరలించారు, ముగ్గురు పిల్లలు ఉన్న రమ్య ఉరివేసుకొని చనిపోవడం చాలా బాధాకరమని కుటుంబంలో మరియు గ్రామంలో విషాదఛాయలు అనుముకున్నాయి, రమ్య భర్త దుబాయ్ లో ఉండడంతో భార్య మృతిని తెలుసుకున్న కృష్ణారి దుబాయిలో దుఃఖంలో మునిగిపోయారు. భర్త కృష్ణారి వచ్చిన తర్వాత బుధవారం రోజున రమ్య అంత్యక్రియలు నిర్వహించనున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వీరిని దయామయనియులు పెద్ద మనసు చేసుకొని అంత్యక్రియలకు, దినకర్మాలకు ఆదుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# లబ్ధిదారులకు ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్స్ అందజేయాలి

**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్**

ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కీమ్ లో భాగంగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయాలని నగర మేయర్ గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.

బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం మేయర్ ఛాంబర్ లో ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్స్ అందజేత పురోగతిపై టౌన్ ప్లానింగ్ అధికారులతో మేయర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ నగర వ్యాప్తం గా 31 వేల దరఖాస్తులు స్వీకరించగా అందులో 50 శాతం దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, ఇంకా మిగిలియున్న దరఖాస్తులు పరిష్కరించి ప్రొసీడింగ్స్ అందజేయాల్సి ఉందని, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు సమన్వయం చేసుకొని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రతి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ప్రతిరోజు కనీసం క్షేత్ర స్థాయిలో 10 దరకాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. దరకాస్తుదారునికి టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యక్తిగతం గా ఫోన్ ద్వారా సమాచారం అందజేసి క్షేత్ర స్థాయి లో సంబంధిత ప్లాట్ ను శుభ్రం గా చేసి పెట్టుకునేలా వారికి ఫోన్ ద్వారా ముందస్తుగా తెలియజేసి అనంతరం అధికారులు పరిశీలన చేసి ప్రొసీడింగ్స్ అందజేసేలా చూడాలని మేయర్ అన్నారు.

ఈ కార్యక్రమం లో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, సమ్మయ్య, ఏసిపిలు ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి, టిపిఎస్ లు, టి పి బిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే



**ఆసిఫాబాద్, సెప్టెంబరు** మే కార్తి దినపత్రిక ?

విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్‌లో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా విద్యశాఖ అద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్, ఇన్‌ఛార్జ్ డీఈఓ దీపక్ తివారి, ఎమ్మెల్యే కోవ లక్ష్మీతో కలిసి హజరై సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్ విద్యార్థులతో ముడిపడి ఉందని విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. జిల్లాలో భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా మారుమూల గ్రామాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోదిస్తూ అంకిత బావంతో పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో అనేక మౌళిక వసతులు కల్పిస్తుందని నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షల్లో పురోగతి సాధించాలని, పాఠశాలల్లో విద్యార్థుల హజరు 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయలని సూచించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. జిల్లాలో ఉత్తమ సేవలందించిన నలుగురు పీజీ హెచ్‌ఎంలు, 22 స్కూల్ అసిస్టెంట్లు, 14 మంది ఎస్జీటీలు, ముగ్గురు కేజీబీవీ ఉపాధ్యాయులు, ఇద్దరు ఈఆర్పీలు, 13 మంది గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యా యులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, విద్యశాఖ అధికారి ఉదయ్‌బాబు, బీసీ సంక్షేమాధికారి సజీవన్, పీఏసీఎస్ ఛైర్మన్ ఆలీబీన్ ఆహ్మద్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు అండగా ఉంటాం

**ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు మేకార్తి దినపత్రిక**

జిల్లా యంత్రాంగం మత్స్యకార కుటుంబాలకు అండగా ఉంటుందని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఆసిఫాబాద్ మండలం అడ గ్రామంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం విజయ వాహిణి చారిటబుల్ ఫౌండేషన్, టాటా ట్రస్ట్ సౌజన్యంతో మత్స్యకారులకు బోటు, వలలు, టార్చ్‌లైట్లు ఇతర పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారులకు అందిస్తున్న పరికరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విజయవా హిణి చారిటబుల్ ఫౌండేషన్, టాటా ట్రస్ట్ వారు చేపలు పట్టే వారికి అత్యధునిక పరిక రాలు అందజేయడం అభినందనీయమని చెప్పారు. జిల్లా యంత్రాంగం మత్స్యకార కుటుంబాలకు ఎల్లప్పుడు తోడుగా ఉంటుందన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద వివిధ వ్యాపారాలు నిర్వహించేందుకు ప్రొత్సహిస్తోందని చెప్పారు. చేపలు పట్టి మార్కెట్‌కు తరలించేందుకు స్టోరేజీ కోసం యంత్రాలను అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అదికారి సాంబశివరావు, విజయవాహిణి చారిటబుల్ ఫౌండేషన్, టాటా ట్రస్ట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు త్వరగా మొదలు పెట్టాలి



**హనుమకొండ: మేకార్తి దినపత్రిక**

ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను త్వరగా మొదలు పెట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.

బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కార్యాలయ సమీపంలోని టీటీడీసీ ప్రాంగణంలో రూ. 5కోట్ల వ్యయంతో నిర్మాణ పనులు మొదలుపెట్టిన ఇందిరా మహిళా శక్తి భవనం పురోగతిని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనుల పురోగతి గురించి పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారామ్ కలెక్టర్ కు వివరించారు. అక్కడ ఎలాంటి ఇబ్బందులు, నిర్మాణ పనులు ఎప్పటి వరకు పూర్తి చేస్తారు అనే వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లో మట్టి పనులను పూర్తిచేసి పునాది పనులను ప్రారంభిస్తామని ఈఈ ఆత్మారామ్ కలెక్టర్ కు వివరించారు. భవన నిర్మాణ ప్లానింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులు వేగవంతంగా జరగాలని అన్నారు. సకాలంలో నిర్మాణ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ మేన శ్రీను, పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాసరావు, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# జాతీయం

## ఎన్డీయేది నైతికంగా పరాజయమే



**న్యూఢిల్లీ, సెప్టెంబరు, మేకార్తి దినపత్రిక**

ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్‌డీఏ సంఖ్యాపరంగా గెలిచినా నైతికంగా, రాజకీయంగా మాత్రం ఓటమి పాలైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మలికార్జున ఖర్గే విమర్శించారు. ఇది కేవలం ఎన్నిక మాత్రమే కాదని, అంతకుమించిన సైద్ధాంతిక యుద్ధమని పేర్కొన్నారు. ఈ ఎన్నికలో ప్రతిపక్ష పార్టీలు ఐక్యంగా నిలబడ్డాయన్నారు. ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన అత్యున్నత పార్లమెంటరీ సంప్రదాయాలు పాటిస్తారని, ప్రతిపక్షానికి సమాన గౌరవం అవకాశం ఇస్తారని, అధికార పక్షం ఒత్తిళ్లకు తలొగ్గరని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## ఏపీ భవన్‌లో ప్రత్యేక సెల్




**న్యూఢిల్లీ/శ్రీకాకుళం, సెప్టెంబరు మేకార్తి దినపత్రిక :**

నేపాల్‌లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో.. ఆ దేశంలో చిక్కుకున్న తెలుగు వారి తక్షణ సహాయార్థం ఏపీ ప్రభుత్వం న్యూఢిల్లీలోని ఏపీ భవన్‌లో అత్యవసర సెల్‌ను ఏర్పాటు చేసింది. పర్యాటకం నిమిత్తం నేపాల్‌కు వెళ్లి అక్కడి హెటళ్లలో చిక్కుకుపోయిన తెలుగు పౌరుల సహాయార్థం ఈ సెల్ పనిచేస్తుంది. సహాయం కోసం o91 9818395787 నంబరులో సంప్రదించవచ్చని తెలిపింది. మానస సరోవర్ యాత్రకు వెళ్లి నేపాల్‌లో చిక్కుకుపోయిన తెలుగువారు ఆందోళన చెందవద్దని, తాము అండగా ఉంటామని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ భరోసా ఇచ్చారు. మరోవైపు, నేపాల్ పరిణామాలపై భారత్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. హింస నేపథ్యంలో నేపాల్‌లో ఉన్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని కోరింది.

## ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు




**ఇంటర్నెట్ డెస్క్: మేకార్తి దినపత్రిక :**

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఘన విజయం సాధించారు. ఆయన ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు అయింది. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ధించారు. ఆయన ఉపరాష్ట్రపతి బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సెప్టెంబర్ 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ మరికొన్ని గంటల్లో రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.

## 13న ఇళయరాజాకు సన్మానం



**చెన్నై: మేకార్తి దినపత్రిక :**

దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజాకు ఈ నెల 13న తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం సన్మానించనుంది. 82 యేళ్ళ ఇళయరాజా పలు భారతీయ భాషల్లో అనేక చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించిన విషయం తెల్సిందే. ఆయన చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో అగ్రనటులు రజనీకాంత్, కమల్ హాసన్ తదితరులు హాజరుకానున్నారు.

# మీ పార్టీనే వెంటిలేటర్‌పై ఉంది

## ముందు అది చూసుకో



**చెన్నై: మేకార్తి దినపత్రిక**

అన్నాడీఎంకే ఐసీయూలో ఉందని వ్యాఖ్యానించిన డిప్యూటీ సీఎం ఉదయనిది)కి కౌంటర్ ఇచ్చేలా అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఈపీఎస్ ఘాటుగా విమర్శించారు. వారి పార్టీ వెంటిలేటర్‌పై ఉందన్న వాస్తవాన్ని గ్రహించకుండా అన్నాడీఎంకే ఐసీయూలో ఉందని ఉదయనిధి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. 'మక్కలై కాప్పోం-తమిళగత్తై మీడ్పోం' నినాదంతో ప్రారంభమైన ఈపీఎస్ ప్రచారయాత్ర మంగళవారం రెండోసారి కోవై జిల్లాకు చేరుకుంది. తొండాముత్తూరు నియోజకవర్గ పరిధిలోని సెల్వపురంలో మాజీ మంత్రి ఎస్పీ వేల్‌మణి, ఎమ్మెల్యే అమ్మన్ అర్జునన్ ఏర్పాటు చేసిన రోడ్‌షోలో ఈపీఎస్ మాట్లాడుతూ, డీఎంకే ప్రభుత్వ అవినీతిని ఎండగట్టేందుకే అన్నాడీఎంకేను స్థాపించిన ఎంజీఆర్ ప్రజాధరణతో రాష్ట్రాన్ని 25యేళ్లకు పైగా పరిపాలించి ప్రజలకు అన్ని విధాలా లబ్దిచేకూర్చారని, ఆయన బాటలో పయనించిన మాజీముఖ్యమంత్రి జయలలిత కూడా రాష్ట్రాభివృద్ధికి ఎనలేని కృషిచేశారన్నారు. డీఎంకే ప్రభుత్వంలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపిం చారు. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని, అయితే ఈ వాస్తవాన్ని గ్రహించకుండా ఉదయనిధి అన్నాడీఎంకే ఐసీయూలో ఉందని చెబుతున్నారని, నిజానికి వెంటిలేటర్‌లో ఉన్నది డీఎంకేనే అనిఈపీఎస్ కౌంటర్ ఇచ్చారు.

## ఎన్నికల్లో 'పిండ ప్రదానం' పాలిటిక్స్




**గయా(బీహార్) సెప్టెంబర్ 10 మేకార్తి దినపత్రిక :**

బీహార్‌లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ పితృదేవతలకి సమర్పించే 'పిండ ప్రదానం' మీద కూడా రాజకీయాలు నడుస్తున్నాయి. ఇదే అంశాన్ని విమర్శనాస్త్రంగా చేసుకుని బీహార్‌లోని రాష్ట్రీయ జనతా దళ్ (%=జీణ%) అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలకు దిగారు. ప్రధాని మోదీ గయాలో తన మాతృమూర్తికి చేయదల్చిన 'పిండ ప్రదానం' కార్యక్రమం మీద లాలూ యాదవ్ విమర్శలు గుప్పించారు.

ఇది.. జనతా దళ్ (యునైటెడ్) అధ్యక్షుడు నీతీష్ కుమార్ రాజకీయ జీవితానికి 'పిండ ప్రదానం' చేయడానికి ఉద్దేశించిందంటూ లాలూ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు బీహార్ రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి. కాగా, ప్రధాని నరేంద్రమోదీ తన పుట్టిన రోజైన సెప్టెంబర్ 17వ తేదీన తల్లి దివంగత మీరాబెన్‌కి గయాలో పిండప్రదానం చేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే లాలూ యాదవ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

లాలూ ప్రసాద్ యాదవ్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో ఒక వీడియో షేర్ చేస్తూ, మోదీపై 'ఓట్ చోరీ' ఆరోపణలు చేశారు. గయాలో మోదీ 13,000 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, రెండు రైళ్లను జెండా ఊపి ప్రారంభించడం ఓట్ చోరీలో భాగమేనని లాలూ యాదవ్ ఆరోపించారు. మోదీ రాష్ట్రంలో ఎన్నికల ముందు రాజకీయ లబ్ధి పొందేందుకు పలు రకాలుగా ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తల్లికి గయాలో పిండ ప్రదానం కూడా ఇలాంటిదేనన్నారు.'పిండ ప్రదానం' అనే హిందూ సంప్రదాయాన్ని రాజకీయ కోణంలో ఉపయోగించడం ద్వారా మోదీ, బీహార్ లో కొత్త రాజకీయాలు చేస్తున్నారని లాలూ ప్రసాద్ యాదవ్ ఎద్దేవా చేశారు. నితీష్ కుమార్‌ను బీజేపీ, తన నీడలోకి లాగేసుకుందని కూడా లాలూ యాదవ్ అన్నారు. కాగా, ఈ వివాదం బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కాంగ్రెస్ మహాగఠబంధన్ మధ్య మరింత రాజకీయ వేడిని రేకెత్తించింది. బీహార్ ఎన్నికల్లో మహిళలు, ముస్లిం ఓటర్లు, కుల గణాంకాలు కీలక పాత్ర పోషిస్తాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తాజా పొలిటికల్ డ్రామా బీహార్‌లో ఎన్నికల యుద్ధాన్ని మరింత ఆసక్తికరంగా మార్చింది. ఇక్కడ సాంప్రదాయం, రాజకీయాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి.

## సంజయ్ కపూర్ ఆస్తుల కోసం రగడ



**ఇంటర్నెట్ డెస్క్: మేకార్తి దినపత్రిక :**


బాలీవుడ్ నటి కరిష్మా కపూర్ ఇద్దరు పిల్లలు.. తమ తండ్రి, ప్రముఖ వ్యాపారవేత్త సంజయ్ కపూర్‌కు చెందిన రూ.30 వేల కోట్ల ఆస్తిలో వాటాలు కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు నేడు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా నాటకీయ స్థాయిలో వాదోపవాదాలు జరిగాయి. కరిష్మ కపూర్ ఇద్దరు పిల్లలతో పాటు వారి నాన్నమ్మ, సంజయ్ కపూర్ తల్లి రాణి కపూర్, ఆయన భార్య ప్రియా సచ్‌దేవ్ కపూర్ విచారణకు హాజరయ్యారు. సంజయ్ తన ఆస్తి మొత్తాన్ని తన భార్య ప్రియ పేరిట రాసిన విల్లును వారు సవాలు చేశారు. కరిష్మ పిల్లల తరపున సీనియర్ అడ్వొకేట్ మహేశ్ జెత్మలానీ వాదనలు వినిపించారు. సంజీవ్ భార్య ప్రియ తరపున సీనియర్ లాయర్లు రాజీవ్ నాయర్, షేయల్ ట్రీహాన్ తమ వాదనలు వినిపించారు %ప్రియ గానీ, తమ తండ్రి సంజయ్ గానీ విల్లు గురించి తమ ముందు అంతకుముందెప్పుడూ ప్రస్తావించలేదని పిల్లలిద్దరూ అన్నారు. తమ సవితి తల్లి ప్రియ వ్యవహార శైలి చూస్తుంటే ఆ విల్లు నకిలీదన్న అనుమానం కలుగుతోందని చెప్పారు. ఈ వాదనలను ప్రియా కపూర్ తరపు లాయర్లు తోసి పుచ్చారు. సంజయ్ మరణానికి ముందే ఆ పిల్లలకు కపూర్ కుటుంబానికి చెందిన రాణీ కపూర్ ట్రస్టు నుంచి కొన్ని ఆస్తులు సంక్రమించాయని అన్నారు. ఆటోమొబైల్ విడిభాగాల తయారీ సంస్థ సోనా కామ్‌స్టర్‌లో ఈ ట్రస్టుకు వాటాలున్నాయి

ప్రియ తరపు లాయర్లు వాదిస్తూ ఈ కేసులో ఏడుపులు పెడబొబ్బలు ఎక్కువయ్యాయని వ్యాఖ్యానించారు. ప్రియ సంజయ్ కపూర్ భార్య అని, ఇన్నాళ్లు కరిష్మా ఎక్కడ ఉందని ప్రశ్నించారు. కరిష్మ, సంజయ్ విడాకుల వ్యవహారం అప్పట్లో రసాభాసగా మారిన విషయాన్ని కూడా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆస్తిలో తమకేమీ వాటా దక్కలేదని వారు గోల చేస్తున్నారని, వారేమీ చేతిలో చిల్లిగవ్వ లేకుండా రోడ్డుమీదకు వచ్చేయలేదని కామెంట్ చేశారు. విల్లును రిజిస్టర్ చేయనంత మాత్రాన చెల్లుబాటు కాకుండా పోదని అన్నారు. 'మరణించిన వ్యక్తి విషయంలో కాస్త దయ చూపండి. నా బిడ్డకు ఆరేళ్లు. గత 15 ఏళ్లుగా కర్మిష్మా జాడ కూడా లేదు' అని ప్రియ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

ఇక సంజయ్ తల్లి రాణి కపూర్ కూడా తన వాదనలు వినిపించారు. 'నేను తలదాచుకునేందుకు ఒక గూడు కూడా లేకుండా చేసి నా కొడుకు వెళ్లిపోయాడా? నాకు 80 ఏళ్లు. ఈ రోజు నాకంటూ ఏమీ మిగల్లేదు. విల్లు చూపించమని నేను ఇప్పటివరకూ 15కు పైగా ఈమెయిల్స్ పంపించా. ఒక్కదానికీ సమాధానం రాలేదు. ఇక్కడ ఏదో జరుగుతోంది. ఆస్తిలో దాదాపు 10 వేల కోట్లు నాకు చెందాలి' అని అన్నారు. అన్ని పక్షాల వాదనలు విన్న కోర్టు ప్రియను ఈ విషయాలపై స్పందించాలని ఆదేశించింది. విచారణను అక్టోబర్ 9కి వాయిదా వేసింది

# అంతర్జాతీయం

## నేపాల్ మహిళా మంత్రి జీవితం తలకిందులు



**ఇంటర్నెట్ డెస్క్: మేకార్తి దినపత్రిక :**

ఆమె ఇటీవలి వరకూ నేపాల్ విదేశాంగ మంత్రిగా పనిచేసిన ఆర్జు రానా దేవుబా. ఆమె భర్తేమో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా. నేపాల్ రాజకీయాల్లో ఇద్దరూ కీలక నేతలే. అధికారం, హంగూ ఆర్భాటాలకు ఏమాత్రం లోటులేని బ్యాక్ గ్రౌండ్. కానీ చూస్తుండగానే వారి జీవితం తలకిందులైపోయింది. కొద్ది రోజుల క్రితం అధికారిక లాంఛనాల మధ్య ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆర్జు దేవుబాపై ప్రజాగ్రహం వెల్లువెత్తి హింసాత్మక ఘటనలకు దారి తీసింది. రక్తమోడుతున్న మొహంతో ఆమె ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పారిపోవాల్సిన దుస్థితి దాపురించింది.

ఆమె జీవితం ఎలా తలకిందు య్యిందో చెప్పే ఫొటోలు ప్రస్తుతం నెట్టింట ట్రెండింగ్‌లో ఉన్నాయి సుమారు ఐదు రోజుల క్రితం మంత్రి ఆర్జు దేవుబా అమెరికా విమానాలను ఆవిష్కరించారు. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించిన ఆమె అధికారిక హోదాతో వెలిగిపోతూ కనిపించారు. ఆత్మవిశ్వాసం ఉట్టిపడుతున్న ఆమె ఫొటోలు నెట్టింట సహజంగానే వైరల్ అయ్యాయి. ఆ తరువాత కొన్ని రోజులకే నేపాల్‌ను జెన్ జీ నిరసనలు సునామీలా ముంచెత్తాయి. ప్రభుత్వ అధికారాలు, మందిమార్బలంతో హోదా వెలగబెట్టిన వారంతా ఈ జనసునామీలో కొట్టుకుపోయారు మాజీ ప్రధాని దేవుబా ఇంటిపై కూడా నిరసనకారులు దాడి చేయడంతో దేవుబా, ఆయన భార్య ఆర్జు ఏమీ చేయలేక చూస్తుండిపోయారు. ప్రాణాలతో ఎలా బయటపడాలో తెలియక తల్లడిల్లిపోయారు. చివరకు కొందరు ఆ జంటపై కూడా దాడి చేయడంతో ఆర్జు ముఖం రక్తసిక్తమైంది. ఇందుకు సంబంధించిన చిత్రాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. నేపాల్ పరిస్థితులకు కారణాలు ఏమైనప్పటికీ జనాగ్రహం పెల్లుబికితే ఎంతటి వారైనా అధోగతి పాలవ్వాల్సిందేనంటూ నెట్టింట జనాలు ఈ ఫొటోలపై కామెంట్ చేస్తున్నారు

సోషల్ మీడియాపై నిషేధాన్ని వ్యతిరేకిస్తూ మొదట కదం తొక్కిన జనాల దృష్టి ఆ తరువాత అక్కడి పాలకవర్గాల అక్రమాలు, అన్యాయాలపై పడి నిరసనలు హింసాత్మక మలుపు తిరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం యావత్ దేశాన్ని నేపాల్ ఆర్మీ తన ఆధీనంలోకి తీసుకుంది. ఈ నిరసనలకు ముగింపు పలికేందుకు రాష్ట్రపతి రామ్‌చంద్ర పౌడేల్ మరికాసేపట్లో నిరసనకారులతో సమావేశం కానున్నారు.

## నేపాల్లో చిక్కుకున్న భారత మహిళ

### కాపాడాలని కోరుతూ వీడియో రిలీజ్




**మేకార్తి దినపత్రిక :**

నేపాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు అక్కడి ప్రజలతోపాటు టూరిస్టులకు కూడా ఇబ్బంది కరంగా మారాయి. జెన్ జెడ్ పేరుతో యువత చేస్తున్న ఆందోళనల్లో ఓ భారత మహిళ కూడా చిక్కుకుంది. ఈ విషయాన్ని ఆమె సోషల్ మీడియా ఇన్ స్టాగ్రామ్ వేదికగా ఎమోషనల్ వీడియో పోస్ట్ చేసి కాపాడాలని కోరింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

వీడియోలో ఆమె నా పేరు ఉపాసన గిల్. నేను భారత్ నుంచి నేపాల్లో వాలీబాల్ లీగ్ నిర్వహించడానికి వచ్చాను. నేను ఉన్న హెటల్ పూర్తిగా తగలబడింది. నా బ్యాగులు, పాస్‌పోర్ట్, డబ్బులు అన్నీ లోపలే ఉన్నాయి. నేను స్పాలో ఉన్నపుడు కొంతమంది కర్రలతో కొట్టేందుకు నా వెంట వచ్చారు. నేను ఏదో ఒక విధంగా బతికి బయట పడ్డానని వీడియోలో తెలిపింది. దయచేసి ఈ వీడియోని ఇండియన్ ఎంబసీకి పంపాలని, కాపాడాలని కోరింది. మా వెంట చాలామంది భారతీయులు ఉన్నారని, మేమంతా ఇక్కడ చిక్కుకుపోయామని చెప్పింది. ఆ క్రమంలో ప్రధాని మోదీ, భారత విదేశాంగ మంత్రి జైశంకర్ సహా పలువురికి ఈ వీడియోను ట్యాగ్ చేసింది.

భారత రాయబార కార్యాలయం స్పందన

కాట్మాండులోని భారత రాయబార కార్యాలయం వెంటనే స్పందించి, అక్కడ ఉన్న భారతీయులకు కొన్ని కీలక సూచనలు జారీ చేసింది. ప్రస్తుత పరిస్థితిలో నేపాల్‌కి ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలని సూచించింది. అక్కడ ఇప్పటికే ఉన్న భారతీయులు బయటకు వెళ్లకుండా తాము ఉన్న స్థలంలోనే ఉండాలని కోరింది.

అత్యవసర పరిస్థితుల కోసం హెల్ప్‌లైన్ నెంబర్లు విడుదల చేశారు

నేపాల్లోని యువత, ముఖ్యంగా పేరుతో ఓ పెద్ద ఉద్యమాన్ని ప్రారంభించారు. మొదట సోషల్ మీడియా పైన విధించిన నిషేధానికి వ్యతిరేకంగా మొదలైన ఈ ఉద్యమం, క్రమంగా దేశ రాజకీయ వ్యవస్థపై విశ్వాసం కోల్పోయిన యువత ఆగ్రహంగా మారింది. ప్రధానమంత్రి %ఖ్రా. వాష్ముతీఝ రాశ్రీఅ% నేతృత్వంలోని ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు, నిర్లక్ష్యం కూడా దీనికి కారణాలని పలువురు చెబుతున్నారు. ఈ ఆందోళనలు తీవ్రమవుతూ దేశ వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలపై దాడులు జరిగాయి. కొన్ని ప్రభుత్వ భవనాలు, పార్లమెంట్ బిల్డింగ్, రాజకీయ నాయకుల ఇళ్లు తగలబెట్టారు. ఈ నిరసనల కారణంగా రెండు రోజుల్లోనే దాదాపు 20 మంది ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు తెలిపారు. ప్రస్తుతం నేడు మూడో రోజు కూడా నిరసనలు కొనసాగుతున్నాయి.

## అగ్నికి టిక్ టాక్ ఆజ్యం

**కఠ్మాండూ, సెప్టెంబరు మేకార్తి దినపత్రిక :**

నేపాల్‌ను కుదిపేస్తున్న డిజిటల్ యువ ఆందోళనలకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'టిక్‌టాక్' మరింత ఆజ్యం పోసింది. స్థానిక మీడియా కథనాల ప్రకారం, టిక్‌టాక్‌లోని 'న్యూ నేపాల్' అనే ఖాతాలో పోస్టు అయిన పలు ఫొటోలు, వ్యాఖ్యానాలు సోమవారం జరిగిన పార్లమెంటు ముట్టడిని ప్రేరేపించాయి. నేపాల్‌లో నిషేధం నుంచి తప్పించుకున్న ఒకే ఒక్క సామాజిక మాధ్యమం 'టిక్ టాక్'. ఇందులో 'సెప్టెంబరు 8' అనే శీర్షికతో పార్లమెంటు ఫొటోను 'న్యూ నేపాల్' పోస్టు చేసింది. అలాగే, తగలబడిపోతున్న పార్లమెంటు.. మంటలు ఆర్పుతున్న సిబ్బందికి చెందిన మరో ఫొటోను కూడా పోస్టు చేసింది ఎవరీ సుదన్ గురుంగ్? సోషల్ మీడియాపై నిషేధాన్ని వ్యతిరేకిస్తూ నేపాల్‌లో బద్దలైన ఆందోళనల నేపథ్యంలో తెరపైకి వచ్చిన పేరు సుదన్ గురుంగ్ (36). ఈయన నడుపుతున్న ఎన్‌జీవో సంస్థ 'హామీ నేపాల్' నేపాల్ ఆందోళన లకు నాయకత్వం వహిస్తోంది. డిజిటల్ కట్టడితో మొదలైన ఉద్యమం గురుంగ్ చొరవతో ఇప్పుడు పౌర ఉద్యమంగా రూపుదాల్చింది. నేపాల్‌లో శాంతియుత ఆందోళనలకు పిలుపునిస్తూ ఆయన ఇన్‌స్టాగ్రామ్‌లో మొదటినుంచీ పోస్టులు పెడుతూ వచ్చారు. అంతేకాదు,



ఆందోళనలు మొదలయితే ఏఏ మార్గాలు పోరాటాలకు అనుకూలం, ఎక్కడెక్కడ అప్రమత్తంగా ఉండాలనేది ముందస్తుగానే గురుంగ్ సూచించేవారు. గురుంగ్ పేరు నేపాల్‌లో తొలిసారి 2015 భూకంపం సమయంలో వినిపించింది. ఆ భూకంపంలో సొంత కుమారుడిని ఆయన కోల్పోయారు. ఆ ఘటన తర్వాత ఎన్‌జీవోను పెట్టారు. ఈవెంట్ మేనేజర్‌గా చేస్తున్న పనిని మానివేసి పూర్తికాలం పౌర ఉద్యమకారుడిగా మారారు.

## వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం



**మేకార్తి దిన పత్రిక సెప్టెంబర్ సిరిసిల్ల ప్రతినిధి**

వైద్య చికిత్స నిమిత్తం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 35 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో అందజేశారు.బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన ఎదురుగట్ల నాగరాజు ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లగా, అక్కడ బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం రావడంతో స్వదేశానికి తీసుకువచ్చారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఆయన వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం చేయాల్సిందిగా ఆయన భార్య లావణ్య జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను వేడుకుంది.

స్పందించిన జిల్లా కలెక్టర్ వైద్య చికిత్స నిమిత్తం 35 వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును నాగరాజు భార్య లావణ్య కు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అందజేశారు. తన భర్త వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్ కు లావణ్య కృతజ్ఞతలు తెలిపింది.

## ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి



**మే కార్తి దినపత్రిక సిద్దిపేట**
**జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్ సెప్టెంబర్**

చుంచు రమేష్ మాదిగ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి సామ్రాట్ ప్రకాష్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 15 తారీఖున చేయూత మరియు వికలాంగుల పింఛన్దారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోల్లో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు, బీడీ, చేనేత, గీత పెన్షన్ 2000 రూపాయలు ఉన్న పింఛను 4000 రూపాయలు

వికలాంగులకు 4000 రూపాయలు ఉన్న పింఛన్ ను 6000 చేస్తా అని బహిరంగ సభలలో ప్రసంగాలు చేసి మాట నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చేయూత పింఛన్దారులకు మరియు వికలాంగులకు అదనంగా 2000 రూపాయలు పెంచాలని ఎమ్మార్వో కార్యాలయ ముట్టడిని పెద్ద ఎత్తున నిర్వహించాలని లింగారెడ్డి పల్లె గ్రామంలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వార్డు కమిటీ అధ్యక్షుడు చెప్పాల రాజశేఖర్ పెరిక నాంపల్లి ఎంఎస్పి వార్డు అధ్యక్షుడు మరియు వార్డ్ కమిటీ వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ చేనేత గీత పెన్షన్దారులు పాల్గొన్నారు.

## 8000 రూపాయలు ఆర్థిక సహాయం



**మే కార్తి దినపత్రిక చేర్యాల ప్రతినిది**
**కర్రోల్ల నవజీవన్ సెప్టెంబర్**

నాగపురి గ్రామానికి చెందిన శనిగరం బాల నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగినది. వారికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి నాగపురి బి ఆర్ ఎస్ పార్టీ తరఫున అండగా ఉండి 8000 రూపాయలు ఆర్థిక సహాయం సహాయము చేయడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కరుణాకర్,పార్టీ సీనియర్ నాయకులు ప్రెజ్ఞాపురం నర్సింలు, డబ్బా సత్యనారాయణ,దేవనబోయిన పరుశురాములు, స్వామి, ముబాషీర్, కరుణాకర్, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మూల వాగు మూడవ బ్రిడ్జి పనులు ప్రారంభం



**మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ వద్దగల మూలవాగు పై మూడవ బ్రిడ్జి పనులు ప్రారంభమయ్యాయి బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా మొదటగా పిల్లర్ల వద్ద జెసిబి లతో భూమిని చదును చేసే ప్రక్రియ కొనసాగుతుంది

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలతో పనులు ప్రారంభం కావడం పట్ల పట్టణ ప్రజలు హర్ష%శీ% వ్యక్తం చేస్తున్నారు

# కాషాయ జండానే గాడ్ ఫాదర్‌గా నమ్ముకున్న వ్యక్తి

## బొక్క నరసింహారెడ్డి



మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిది

బొక్క నరసింహారెడ్డి భారతీయ జనతా పార్టీ ఏ ఊపిరిగా భావించి అహర్నిశలు పార్టీ కోసం గత 42 సంవత్సరాలుగా పనిచేస్తూ రంగారెడ్డి జిల్లాలో నాటి కాంగ్రెస్, టిడిపి, బి.ఆర్.ఎస్ ప్రభుత్వాలతో పోరాడి భారతీయ జనతా పార్టీ క్యాడర్ ను కాపాడుకుంటూ వచ్చి రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీని తన ప్రాణ సమానులైన కార్యకర్తలతో కలిసి ఒక తిరుగులేని శక్తిగా నిలబెట్టారు . గ్రామ శాఖ అధ్యక్షుడు నుండి జిల్లా అధ్యక్ష పదవి వరకు, అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో కిసాన్ మోర్చా పదవి చేసిన అనుభవం, రాష్ట్రంలో ఎవ్వరు చేయనిది 9 సంవత్సరాలు జిల్లా అధ్యక్షుడిగా, 6 సంవత్సరాలు జిల్లా జనరల్ సెక్రెటరీగా చేశారు ఇవన్నీ గ్రహించి మన పార్టీ పెద్దలు, రాష్ట్ర నాయకత్వం, కేంద్ర మంత్రులు ఈసారి ఎలానైనా బొక్క నరసింహా రెడ్డి కి రాష్ట్ర కమిటీలో చోటు దక్కుతుందని హామీ ఇచ్చారు.రంగారెడ్డి జిల్లాలో అనేక ప్రజా ప్రతినిధులు, సొంత మండలంలో మూడు సార్లు వరుసగా ఎంపీపీలను, మున్సిపల్ చైర్మన్ లు వైస్ చైర్మన్ లు %+ఎవీజ% కార్పొరేటర్ల లో కీలక పాత్ర మొన్న జరిగిన %మీూా% మరియు పీఎంఎలక్షన్స్లో గణనీయమైన ఓటు బ్యాంకు పెరగడంలో కృషిచేసిన వ్యక్తి ఎమ్మెల్యే ల గెలుపుకు కృషి చేసిన వ్యక్తి ని రాష్ట్ర కమిటీ కి పరిగణ లోకి తీసుకోకపోవడం హేయమైనది.. సంస్థాగతంగా ఎలాంటి అనుభవం లేని వ్యక్తులకి కమిటీలో కీలక పదవులు దక్కడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. పార్టీయే కుటుంబంగా, కార్యకర్తలే కుటుంబ సభ్యులుగా మెలిగిన ఒక నికార్సైన కార్యకర్తకి దక్కాల్సిన గౌరవం ఎక్కడ? ... ఇలాంటి నేతకే అన్యాయం జరిగినపుడు ఒక సామాన్య కార్యకర్త పరిస్థితి ఏంటి?, అనుభవం లేని వారిని అందలం ఎక్కించడం వెనుక ఆంతర్యమేమిటి? రాష్ట్ర నాయకత్వం ఇప్పటికైనా ఆలోచించాలి.

## చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్పూర్తిగా తీసుకోవాలి



**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ సిరిసిల్ల ప్రతినిధి**



వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ బుధవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోహొజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్హొ సందీప్ కుమార్ ఝా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అని ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్పూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమికపోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్పూర్తిని చూపిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య,వివిధ శాఖలఅధికారులు,సిబ్బంది,రజక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# సాండ్ బజార్ ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలోని వాణినగర్‌లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం సాండ్ బజార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు తక్కువ ధరలో, సులభంగా ఇసుక అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ ప్రకారం సాండ్ బజార్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, దీంతో దళారీ వ్యవస్థ, ఇసుక దోపిడీకి అడ్డుకట్ట పడుతుందని అన్నారు.
స్టాక్ పాయింట్ల వద్ద రూ.800 చెల్లిస్తే ఇసుక ఇంటికే చేరేలా సదుపాయం కల్పించామని తెలిపారు. అలాగే లారీలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఉన్న లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సాండ్ బజార్‌లు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఉదాహరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, టిజిఎండిసి జనరల్ మేనేజర్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డీవో మధుసూదన్, ప్రాజెక్ట్ అధికారి వినయ్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి బాల కిష్టయ్య చిత్రపటానికి పుష్పాంజలి

**సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య**



గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి అశోక్ రాజమౌళి, తండ్రి మంత్రి బాల కిష్టయ్య దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లు అర్పించిన రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న మరియు. సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, ఎల్లారెడ్డిపేట మండల ఫాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, అందే సుభాష్, అశోక్, రాజిరెడ్డి, రామగౌడ్ తదితరులు. పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ అభ్యర్థిగా మాగంటి సునీత



**మేకార్తీక్ దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై బిటిఆర్ఎస్ కీలక నిర్ణయం తీసుకుంది.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పేరును దాదాపు ఖరారు చేసినట్లు తెలుస్తోంది.తెలంగాణ భవన్లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజ కవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలతో భేటీ అయిన ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.సునీత పేరును ఫైనల్ చేసినట్లు సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది

## 12న సిద్దిపేట ఐటి టవర్లో ఇంటర్వ్యూలు





**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ సిద్దిపేట్**

సిద్దిపేట ఐటీ టవర్లో ఈ నెల 12 నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఇన్ఛార్జ్ నరేందర్ గౌడ్ తెలిపారు

హైదరాబాద్కు చెందిన ప్రముఖ కంపెనీ భారత్ బయోటెక్, టి ఏ ఎస్ కే ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. అభ్యర్థులు 2024-25లో బి ఎస్ సి లో 50% మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలన్నారు. ఐటిఐ డిప్లొమా వారికి అవకాశాలు ఉన్నాయన్నారు.8 లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. జాబ్ సిద్దిపేట్

## ఘనంగా సాకలి ఐలమ్మ వర్ధంతి





**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ముస్తాబాద్ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేకంగా దొర గడీలను కూర్చి, వేల ఏకరాలభూమిని పేదప్రజలకు పంచిన, ధీరశాలి భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తికోసం, వీరోచితంగా పోరాడిన వీరనారి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలిదశ, మలిదశ ఉద్యమంలో నారి లోకానికి మేలుకొల్పు బాటలు వేసి తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం జరుగుతున్న సమయంలో స్పూర్తినిచ్చి చిరకాలం ప్రజల మదిలో వీరనారిగా పేరుగాంచి ప్రజాపోరాటాలలో పలకరింపుగా నిలిచి తరతరాలకు తరగని స్ఫూర్తి ని ఇచ్చిన ఆ మహనీయరాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు సుద్దాల దేవయ్య సత్తయ్య మిడిదొడ్డి శరయ్య బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డిలో బీసీ రిజర్వేషన్‌పై
## రేవంత్ రెడ్డి బహిరంగ సభ



**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ కామారెడ్డి ప్రతినిధి**

సన్నాహక సమావేశంలో భాగంగా హైదరాబాద్ లో ప్లాజా హొటల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రివర్యులు శ్రీధర్ బాబు పోన్నం ప్రభాకర్ ఉ మ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు తదితరులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Pri- ted at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com